క్లుప్తంగా

ఆలయంలో పూజలు ప్రారంభం



పూజా కార్యక్రమంలో వేద పండితులు

రాజుపాళెం : మండలంలోని కొట్టాల గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం, శివాలయంలో శుక్రవారం నుంచి వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రాచీన కట్టడాల తరహాలో ఆలయాలను దాతల సహకారంతో సుందరంగా నిర్మించారు. శుక్రవారం ఉదయం గణపతి పూజ, నవగ్రహ ఆరాధన, జప పారాయణ, అభిషేకాలు అర్చనలు చేశారు. సాయంత్రం అగ్ని ప్రతిష్ఠ హోమం, జలాధివాసం, రాత్రి కడపకు చెందిన మహిళల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఐఎన్‌టీఎస్ఓలో విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక సాయిరాజేశ్వరి కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఐఎన్‌టీఎస్ఓ లెవల్–2 పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనపరచారు. పలువురు విద్యార్థులకు గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌టాప్, ప్రథమ బహుమతిగా స్మార్ట్‌వాచ్ తదితర బహుమతులు దక్కించుకున్నారని ఏజీఎం నాగిరెడ్డి తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను ఏజీఎంతో పాటు ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య, వైస్ ప్రిన్సిపాల్ వీణాకుమారి, అకడమిక్ డీన్ జనార్దన్, విశ్వనాథ్, రాజీవ్, మురళీధర్‌రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

చాపాడు : గ్రామ సచివాలయాల పరిధిలోని నిర్వహించే ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డా. రాజేష్‌కుమార్ సూచించారు. మండల పరిధిలోని ఖాదర్‌పల్లెలో శుక్రవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వైద్య బృందం ప్రజలకు అన్ని రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించింది. పరీక్షలు చేయించుకున్న వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. వైద్యాధికారి శ్రీవాణి, ఆప్తాలమిక్ డాక్టర్ తేజ, ఆరోగ్య విస్తరణాధికారి రాఘవయ్య, హెల్త్ అసిసెంట్లు భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

బలవంతంగా టీడీపీ కండువాలు వేశారు



ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన రాజువారిపేట వాసులు

చాపాడు : బలవంతంగా తమకు టీడీపీ కండువాలు వేశారని రాజువారిపేట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ వర్గీయులు మార్తల వీరమోహన్‌రెడ్డి, గంగారపు విష్ణుమోహన్‌రెడ్డి, పిడుగు రవి, పెద్దిరెడ్డి నాగసుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామసుబ్బారెడ్డి, మద్దూరి సుబ్బారెడ్డి, శివకుమార్, కృష్ణారెడ్డి, సుధాకర్, సుబ్బరామిరెడ్డి, విష్ణు, ఈశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాజువారిపేటకు చెందిన వీరందరూ పదేళ్లుగా వైఎస్సార్‌సీపీలో ఉన్నారు. ఈ క్రమంలో గురువారం పలువురు టీడీపీ నాయకులు ప్రొద్దుటూరులో జరిగే ఓ మీటింగ్‌కు తీసుకుపోయి టీడీపీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యం టీడీపీ కండువాలు వేయించారన్నారు. తమ ఇష్టం లేకపోవటంతో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ రామసుబ్బారెడ్డి, జయసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, యువ నాయకులు శెట్టిపల్లె బాబ్జీల సమక్షంలో తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరామని తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి, జయరామిరెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

రెండో రోజు నాలుగు నామినేషన్లు

ప్రొద్దుటూరు: తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నలుగురు అసెంబ్లీ అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ తరపున నంద్యాల వరదరాజులరెడ్డి, నంద్యాల కొండారెడ్డి, భరోసా పార్టీ తరపున చింతల శోభన్ బాబు, స్వతంత్ర అభ్యర్థిగా బొల్లవరం వెంకటప్రసాద్‌రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ అభ్యర్థుల తరపున వారి ప్రతినిధులు నామినేషన్లు ఈఆర్ఓ కొసర్‌భానుకు సమర్పించారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు అవగాహన సదస్సు

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో పోలింగ్ సమయంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆవశ్యకత గురించి డీఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. వలంటీర్లు పోలింగ్ కార్యక్రమాల్లో పాల్గొని సమాజానికి తమ వంతు సేవ చేయాలని డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రదీప్‌కుమార్ రెడ్డి, డాక్టర్ కిరణ్, హరినాథరెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న వస్తేనే ఇంటింటా సంతోషం

- ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి
- ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి పిలుపు
- 22న బద్వేలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ సుధ నామినేషన్

కలసపాడు : జగనన్న వస్తేనే ప్రతి కుటుంబం సంతోషంగా ఉంటుందని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎగువరామాపురం, ఎగువతంబళ్లపల్లె, దిగువతంబళ్లపల్లె, సింగరాయపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి న్యాయం చేసిన జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందజేశారన్నారు. ఇళ్లపట్టాలు, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా తదితర పథకాలను నేరుగా మహిళలకు అందజేసి వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. వివిధ రూపాల్లో పేదలకు సాయం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఇబ్బందులు పెట్టే చంద్రబాబును ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. గత నెలలో రూ.16 కోట్లతో లిఫ్ట్‌ఇరిగేషన్ ద్వారా తడుకు చెరువు వాగుకు నీటిని విడుదల చేసి రైతులకు అంకితం చేశారన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, సూదా రామక్రిష్టారెడ్డి, నారాయణయాదవ్, చిత్తా రాజశేఖర్ రెడ్డి, పులి వీరారెడ్డి, సింగరయ్య, థామస్, ఎ.వి.భాస్కర్‌రెడ్డి, అంకిరెడ్డి, టి.సురేష్, టి.బాలుడు, వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయానికి కృషి చేయండి

బద్వేలు అర్బన్ : వైఎస్సార్‌సీపీ బద్వేలు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధకు రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ బద్వేలు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ నెల 22న డాక్టర్ సుధ నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో శుక్రవారం స్థానిక నెల్లూరురోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బద్వేలు మున్సిపాలిటీ, బద్వేలు రూరల్, గోపవరం, అట్లూరు మండలాల ముఖ్యనేతలతో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలను ప్రతిఒక్కరు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి విజయానికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో భారీ మెజార్టీ సాధించేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని కోరారు.

22న నామినేషన్

బద్వేలు ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సుధ ఈ నెల 22న నామినేషన్ వేయనున్నట్లు ఎమ్మెల్సీ తెలిపారు. 22న ఉదయం 9 గంటలకు స్థానిక సిద్దవటం రోడ్డులోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలోని రామాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీతో వచ్చి నామినేషన్ వేస్తారని తెలిపారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, డీఎల్‌డీఏ చైర్మన్ మాధవరెడ్డి, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, అల్లాబకష్, కేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అందూరి రామకృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాశ్రీరాములు, వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, మున్సిపాలిటీ, ఆయా మండలాల అధ్యక్షులు యద్దారెడ్డి, మల్లికార్జునరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పుల్లయ్య, జెడ్పీటీసీ పోలిరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఎగువరామాపురంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సింగసాని గురుమోహన్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 34వ వార్డులోని రాజుగారివీధి, పప్పులవీధిలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో కేశవరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ బి.మునెయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు అనిల్‌కుమార్‌రాజు, శివయ్య, బిజ్జం రమణ, ఆవుల శ్రీను, రమేష్‌బాబు, శ్రీనివాస్‌యాదవ్, మౌలాలి, రమణారెడ్డి, తిరుపతిరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింగమాల వెంకటేశ్వర్లు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతో ఆరోగ్యం పదిలం

బి.కోడూరు : ఆధ్యాత్మికతో ఆరోగ్యాన్ని పదిలపర్చుకోవచ్చని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దంతెలపల్లె గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన గీత ఆశ్రమం నిర్వాహకులు దివంగత తిమ్మారెడ్డి చెన్నారెడ్డి కాంస్య విగ్రహాన్ని నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డితో కలిసి ఎమ్మెల్సీ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ తిమ్మారెడ్డి చెన్నారెడ్డి 1994లో గీత ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి అందరిలో ఆధ్యాత్మికత పెంపొందించేలా చేశారన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రాజశేఖర్, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

పోరుమామిళ్ల : సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని పుల్లివీడు సర్పంచ్ రఘునాథరెడ్డి కోరారు. శుక్రవారం పేరమ్మగారిపల్లెలో జరిగిన ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ మాట్లాడుతూ జగనన్న పాలనలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి మేలు జరిగిందన్నారు. అందరికీ మేలు చేసిన జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచారంలో పంచాయతీ నాయకులు జయరాంరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గురవయ్య, నాయకులు నారాయణరెడ్డి, ఓబయ్య, రమణ, సుబ్బరాయుడు, రమణారెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



బాలరాజుపల్లెలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ఆదిత్యరెడ్డి

జగనన్నను ఆదరించండి

అట్లూరు : జగనన్నను ఆదరించాలని మండల సచివాలయాల కన్వీనర్ మన్నెంమల్లికార్జునరెడ్డి కోరారు. మండల పరిధిలోని కమలకూరు సచివాలయ పరిధిలో శుక్రవారం వలసపాలెం గ్రామంలో మన్నెం మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముడమాల బాలమునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పొన్నపోలు బ్రహ్మానందరెడ్డి, బోవిళ్లరాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించండి

కాశినాయన : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను భారీ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని బాలరాజుపల్లె, కొండపేట గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పంగాగురివిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జయరామిరెడ్డి, మాజీ సర్పంచ్ దామోదర్, కొండారెడ్డి, విజయన్న, ఓబయ్య, వెంకటేష్, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దోమల నివారణతో మలేరియా దూరం

బి.కోడూరు : దోమల నివారణతో మలేరియాను దూరం చేయవచ్చని, అందువల్ల ప్రతిఒక్కరూ దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవాలని పోరుమామిళ్ల సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. మురుగు కాలువల్లో, నిల్వ నీటిలో దోమల లార్వాలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మలేరియా పరాన్నజీవులు వృద్ధి చెందే విధానాన్ని బొమ్మలు, డ్రాయింగ్ వేయించడంతో పాటు విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేజీబీవీ వైస్ ప్రిన్సిపల్ ఎం.ప్రతిభ, ఉపాధ్యాయురాలు శశికళ, హెల్త్ సూపర్‌వైజర్ జాన్ విలియం, ఎంపీహెచ్‌పీ కుమారి, ప్రియదర్శిని, ఏఎన్ఎం విజయ, ఆశా కార్యకర్త రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

41 మంది వలంటీర్లు రాజీనామా

దువ్వూరు : మండలంలోని దువ్వూరు, కానగూడూరు గ్రామ పంచాయతీల సచివాలయాల పరిధిలోని 41 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను వలంటీర్లు ఎంపీడీఓ సుగుణశ్రీకి అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ ఐదేళ్లలో సీఎం జగన్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు ఇచ్చారని, వచ్చే ఎన్నికల్లో ఆయనను గెలిపిస్తే సంక్షేమ పథకాలు మరింత మెరుగ్గా ప్రజలకు అందుతాయని తెలిపారు.

చాపాడు : మండలంలోని మడూరు గ్రామ సచివాలయ పరిధిలోని 14 మంది గ్రామ వలంటీర్ల శుక్రవారం తమ విధులకు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను వలంటీర్ల ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణికి అందజేసి అమోదించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలనే ఉద్దేశంతో రాజీనామా చేశామన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలకు లోబడి ప్రచారంలో పాల్గొంటామని తెలిపారు.

10 మంది వలంటీర్లు రాజీనామా

రాజుపాళెం : మండలంలోని అర్కటవేముల గ్రామంలో శుక్రవారం 10 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను పంచాయితీ కార్యదర్శి సురేంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డిని గెలిపించుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.



ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

అట్లూరు : మండల పరిధిలోని కమలకూరు సచివాలయం పరిధిలోని మణ్యంవారిపల్లె పంచాయతీలోని 8 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. మణ్యంవారిపల్లె పంచాయతీ పరిధిలోని సునందకుమారి, సుమలత, యల్లమ్మ, వెంకటసుబ్బమ్మ, శిరీష, రామ్మోహన్, నరసింహ, కిట్టయ్య రాజీనామా పత్రాలను ఎంపీడీఓ ఎస్.అమానుల్లాకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమకు ఉద్యోగాలు ముఖ్యం కాదని, జగనన్నను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యమని ప్రకటించారు.

పద్మశాలీయుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నా

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : పట్టణంలోని పద్మశాలీయు సంక్షేమానికి తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. పద్మశాలీయుల సంఘం వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం సభ నిర్వహించారు. రామేశ్వరంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రామేశ్వరంలో చేనేత కుటుంబాల మధ్య జన్మించి పేదరికాన్ని చవిచూశానన్నారు. చేనేతల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. జగనన్న ప్రభుత్వంలో పద్మశాలీయు కులానికి చెందిన జింకా విజయలక్ష్మికి పద్మాశాలీయ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఇప్పించానని, భీమునిపల్లి లక్ష్మీదేవికి మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి ఎంపిక చేశామన్నారు. ప్రస్తుతం ఉన్న కల్యాణ మండపం సరిపోవడం లేదని చెప్పడంతో ఎన్నికల తర్వాత కల్యాణమండపానికి అవసరమైన స్థలాన్ని ఉచితంగా ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. సాధారణ వ్యక్తి అయిన తాను ఈ స్థాయికి ఎదగడానికి మీరు పెట్టిన భిక్షే కారణమని తెలిపారు. గతంలో వేసవి కాలం వచ్చిందంటే తాగునీటి కోసం అర్ధరాత్రి వెళ్లాల్సి వచ్చేదని, గత పాలకులు ఈ సమస్యను పట్టించుకోలేదన్నారు. జగనన్న ప్రభుత్వం రాగానే సమస్యను పరిష్కరించామని, ప్రస్తుతం రోజు నీరు అందిస్తున్నామని చెప్పారు. మున్సిపల్ పార్కు గతంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉండేదని, ప్రస్తుతం రోజు వేలాది మంది పిల్లలతో కుటుంబ సభ్యులు పార్కును సందర్శిస్తున్నారని తెలిపారు. రూ.120 కోట్లతో అన్ని వార్డుల్లో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలను నిర్మించామని తెలిపారు. టీడీపీ అభ్యర్థి వరదరాజులరెడ్డి ఆఫీసు వెళ్లే సిమెంటు రోడ్డు, కాలువను తన హయాంలో నిర్మించినందుకు గర్వంగా ఉందన్నారు. జగనన్న ప్రభుత్వం మళ్లీ వచ్చాక టీటీడీ పాలకమండలిలో పద్మశాలీయులకు స్థానం కల్పించాలని కోరుతామని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, కౌన్సిలర్లు చింపిరి అనిల్‌కుమార్, బలిమిడి వెంకటలక్ష్మి, పద్మశాలీయ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు అగ్గారపు శ్రీనివాసులు, పట్టుశాలీయ సంఘం నాయకులు మేరువ పెంచలయ్య, చెన్నా సాయికృష్ణ, దొరసానిపల్లె సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

అగ్ని ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

బద్వేలు అర్బన్ : అగ్ని ప్రమాదాల నివారణలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ కె.వెంకటసుబ్బయ్య సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, పద్మావతి ఆస్పత్రిలో ఆస్పత్రి సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణ – మార్గాలు అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇళ్ల నుంచి బయటకు వెళ్లేటపుడు టీవీలు, ఏసీలు మొదలగు విద్యుత్ పరికరాలను స్విచ్ఛాఫ్ చేసి వెళ్లడం క్షేమమని వివరించారు. ప్రజలు కూడా సహకారం అందించినపుడే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చన్నారు. అనంతరం బహుళ అంతస్తు భవనాలలో మంటల్లో చిక్కుకున్న పిల్లలను, వృద్ధులను తాడు సహాయంతో ఎలా కిందకు దించుతారో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. అలాగే భవనంలో మంటలు ఆర్పే విధానం, సీఓటు, డీసీపీ యంత్రాలను ఉపయోగించే విధానాన్ని, గ్యాస్ లీకేజీ మంటలను ఆర్పే విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపించడంతో పాటు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.వి.సుబ్బారెడ్డి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



గ్యాస్ సిలెండర్ అగ్నిప్రమాదంపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

పోరుమామిళ్ల: పట్టణంలోని హోలీ రోసరీ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక అధికారి నజీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో ప్రమాదాల గురించి, ప్రాణ, ఆస్తి నష్టం గురించి విద్యార్థులకు, పాఠశాల యాజమాన్యానికి వివరించారు. బహుళ అంతస్తుల భవనంలో అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. భవనం లోపల చిక్కుకున్నవారిని బయటకు తెచ్చే విధానాన్ని, ప్రథమ చికిత్స తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

అగ్ని ప్రమాదాలతో అప్రమత్తంగా ఉండాలి

మైదుకూరు : అగ్ని ప్రమాదాలతో అప్రమత్తంగా ఉండాలని మైదుకూరు అగ్నిమాపక కేంద్రం అధికారి కేపీ వెంకటరమణ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో అగ్ని ప్రమాదాలు నివారణపై వైద్యులు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం అధికారి వెంకటరమణ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు చాకచక్యంగా మంటలను ఆర్పి వేయాలని అన్నారు. అప్పుడే ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా నివారించవచ్చని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా సురక్షితంగా బయట పడాలో, అగ్నిమాపక పరికరాలు ఎలా వాడాలన్న దానిపై రెస్క్యూ మెథడ్స్ గురించి వివరించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ ఎ.సయ్యద్ కరీముల్లా, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



మంటలను ఆర్పే విధానాన్ని ప్రదర్శిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

జగనన్నను మళ్లీ సీఎం చేయండి

చాపాడు : రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించారని, త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని.. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మడూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ నాయకులు వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ఇతర ముఖ్య వైఎస్సార్‌సీపీ నేతలు హాజరుకావటంతో మడూరు కోలాహలంగా ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇంటింటికి తిరిగి ప్రజలకు మేలు చేసిన జగనన్న ప్రభుత్వం మళ్లీ రావాలంటే ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. పేద ప్రజలకు మంచి చేసిన జగన్ ఒక వైపు.. పెత్తందార్లందరూ ఒక వైపు ఉన్నారన్నారు. అనంతరం గ్రామంలో దర్గా వద్ద ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ ప్రభుత్వ సలహాదారుడు ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి, ఎంపీపీ లక్షుమయ్య, జెడ్పీటీసీ శాంతురాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామోహన్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మోహన్‌రెడ్డి, గంగులయ్య, వెంకట్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రామచంద్రయ్య, మహేశ్వర్‌రెడ్డి, బండి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

రఘురామిరెడ్డిని గెలిపించండి

ఖాజీపేట : ప్రజలకు నిత్యం అందుబాటు ఉంటూ ఆపదలో ఆదుకుంటున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని గెలిపించాలని రఘురామిరెడ్డి తనయుడు శెట్టిపల్లి ఆశోక్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పుల్లూరు పంచాయితీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ సిద్దిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, పుల్లూరు మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు మున్వర్, సర్పంచ్ మేసురత్నం, ఎంపీటీసీ సుజానమ్మ, ఉపాధ్యక్షులు హఫీజుల్లా, లక్ష్మిరెడ్డి, దుంపలగట్టు నాయకుడు రెడ్యం రామకృష్ణారెడ్డి, ఆంజనేయ కొట్టాలు సర్పంచ్ పెద్దిరెడ్డితోపాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నేతలది బలుపు కాదు వాపు

బి.కోడూరు : మండలంలో టీడీపీకి ఆధిక్యత లేదని, కానీ ఆ పార్టీ నాయకులు వాపును చూసి బలంగా ఉన్నట్లు భావిస్తున్నారని మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి ఎద్దేవాచేశారు. శుక్రవారం మేకవారిపల్లెలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గురువారం మండలంలోని అంకనగొడుగునూరు గ్రామానికి చెందిన మాజీ మండలాధ్యక్షురాలు బోరెడ్డి పద్మావతి, ఆమె భర్త బోరెడ్డి శేషారెడ్డిలతో పాటు 200 కుటుంబాలు టీడీపీ నాయకుడు రితీష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి చేరినట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. బోరెడ్డి పద్మావతి, బోరెడ్డిశేషారెడ్డి, జయరాములు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఆయనతో పాటు వీరు టీడీపీలో చేరారని, అప్పటి నుంచి టీడీపీలోనే కొనసాగుతున్నారని తెలిపారు. కానీ.. వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి చేరినట్లు ప్రకటనలు ఇప్పించుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీడీపీ కార్యకర్తలకు, అభిమానులకు పసుపు కండువాలు కప్పి ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పద్మనాభరెడ్డి, రమణారెడ్డి, ప్రహల్లాదరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి